# గలగలా గోదారి

భైరవయ్య

త్రళతళ మంటున్న పెద్ద కంచు చెంబుని బుజాన గుడ్డ జోలెని తగిలించుకుని "వో(య్. వెళ్ళొస్తా" అని భార్యతో చెప్పి వీధిలోకి వచ్చాడు రామశాస్త్రి.

రామశాస్త్రికి నలభై యేళ్ళు. ముగ్గురు ఆడ పిల్లల తండ్రి. ఉండేది శుద్ధ పల్లెటూరు. చుట్టుపక్కల వున్న పది వూళ్ళలో యాయవారం చేసుకోవడం అతని వృత్తి. ఆ వృత్తి అతను కావాలని చేపట్టినదికాదు. కుటుంబ పోషణకి తప్పనిసరి పరిస్థితిలో ఆ వృత్తి చేపట్టక తప్పలేదు.

రామశాస్త్రి తండ్రి కొద్దిపాటిగా వేద పండితుడే. వెనక ఏ ఆసరా లేని కుటుంబం అయినా, ఆయన నేర్చుకున్న వేద విద్య కుటుంబ పోషణకి సరిపోయేది. కనీసావసరాలకి ఇబ్బంది లేకుండా వుండేది. రామశాస్త్రి తరవాత ఒక ఆడపిల్ల. రామశాస్త్రికి గర్భాష్టమిలోనే ఉపనయనం చేసి, తను నేర్చుకున్న వేదం, కొద్దిపాటి పంచాంగ జ్ఞానం కొడుక్కు నేర్పుతున్న సమయంలో ఆయనకి పక్షవాతం వచ్చి ఒక పక్కంతా పచ్చుబడిపోయింది. దానితో ఆయన వాక్కు పోయింది. వాక్కుతోపాటు కుటుంబాధారం కూడా పోయింది. ఆ వూళ్లో వున్న పెద్ద కుటుంబాల వాళ్ళు కొన్ని రోజులు సాయం చేశారు. ఎవరైనా ఎన్ని రోజులు చేస్తారయ్యా. ఒక కుటుంబాన్ని పోషించడమన్నది సామాన్యమైన విషయం కాదు గదా. ఆ రోజుల్లో దూరాభార ప్రయాణాలు మామూలు విషయాలు కావాయె.

వేదం నేర్చుకోవాలని. కనీసం స్మార్తమన్నా నేర్చుకుందామని రామశాస్త్రికి వుండేది. ఏది నేర్చుకోవాలన్నా. రాజమండ్రానికో, గుంటూరు మండలానికో వెళ్ళాల్సిందే. ఏదో తిప్పలుపడి వెళదామనుకున్నా, కుటుంబాన్ని పోషించేమార్గం ఏదీ అన్నది సమస్యయిందయ్యా. అందుకనయ్యా ఒక శుభమూహూర్తంలో ఇంట్లో వున్న పెద కంచుచెంబుని తోమి. కళ్ళనీళ్ళతో కొడుక్కు అందించిందయ్యా రామశాస్త్రి తల్లి. నాటినుంచీ ఆ కుటుంబానికి యాయవారమే ఆధారమయింది. యాయవారానికి వెళ్ళే వూళ్ళలో పౌరోహిత్యం చేసే యాజులుగారి దగ్గర స్మార్తం నేర్చుకోడానికి కొంతకాలం ప్రయత్నం చేశాడయ్యా రామశాస్త్రి. 'లంక మేత- గోదావ రీతా'లాగా. రోజూ పాతికమైళ్ళు నడిచి. యాయవారం చేసుకుని. యాజులుగారుండే

## శరీర మాద్యం..

వూరికి వెళ్ళి నేర్చుకోవడం అసాధ్యమయిందయ్యా. అలసిన శరీరం విశ్రాంతి కోరేది చెప్పుకునే పాఠం మనసుకెక్కేది



కాదు. 'ఈ జీవితానికింతే' అని నిర్ణయానికొచ్చిన రామశాస్త్రి. ఆ ప్రయత్నం మానుకుని. తన కంచు చెంబునే నమ్ముకున్నాడయ్యా.

రామశాస్త్రి సాదాగా వుంటాడు. వృత్తి పరంగానే కాక సహజంగా వున్న వినయం అతనికి అంతగా వుండేదయ్యా. అందరికీ అతనిపట్ల అభిమానాన్ని పెంచిందయ్యా పైగా నాటికాలంలో అది అవమానకరమైన వృత్తి కాదయ్యా బ్రాహ్మడికి. విధివిహితమైనదేనయ్యా. అందుకనే ఆ వృత్తి చేసున్నందుకతడు కించపడలేదయ్యా. వేదం నేర్చుకోలేక పోయినందుకే బాధపడ్డాడయ్యా.

రోజూ బ్రాహ్మీ ముహూర్తంలో లేచి. కాలకృత్యాలు తీర్చుకుని. సంధ్యావందనం చేసుకుని గాయత్రిని స్మరించుకుంటూ. నేర్చుకున్న ముక్కలు వల్లెవేసుకుంటూ; కుడిచేత కంచుచెంబు. ఎడంచేత పంచాంగం పట్టుకుని. బుజాన జోలె తగిలించుకుని. రోజూ ఒకటి రెండు వూళ్ళు తిరుగుతూ; అపరాహ్ణానికి సంచారం పూర్తిచేసుకుని ఇంటికి చేరడం రామశాస్త్రి దినచర్య.

అలా వృత్తిచేసుకుంటూనే నలుగురి సాయంతో, మాట మంచితనంతో చెల్లెలి పెళ్ళిచేసాడయ్యా రామశాస్త్రి.

గడిచిన గతం కళ్ళముందు తిరుగుతుంటే నడుస్తున్నాడయ్యా రామశాస్త్రి. అడుగులు మందంగా పడుతున్నాయి. చేరవలసిన వూరు చేరడానికి క్రోసెడు దూరం నడవాలి.

రామశాస్త్రి ఒక్కక్షణం ఆగి. ఊపిరి పీల్చుకుని అడుగేసాడయ్యా.

రామశాస్త్రికి చిన్నప్పట్నుంచీ తరవాణి అన్నం తినడం అలవాటు. యాయవారానికి బయల్దేరిన తొలిరోజుల్లో. అలా తిని వెళ్ళడం తప్పనుకుని. తినకుండా వెళ్ళాడయ్యా. వారం రోజులు తిరిగే సరికి. కాళ్ళు పీకి నీరసం పట్టుకుందయ్యా. ఈ సంగతి అతని తండ్రి గమనించా

డయ్యా. గమనించి, తల నిమురుతూ 'రామశాస్త్రీ! రోజూ తరవాణి తినడం మానకు నాయనా. తినడం తప్పు కాదు. తండ్రిగా నే చెపుతున్నాను 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనం". అంటూ అస్పష్టం గానూ, సౌంజ్ఞల ద్వారాను చెప్పాడయ్యా.

అప్పట్నుంచీ, తండ్రిమాట ప్రకారం తరవాణి తిని, కడుపు చల్లబడగా; చల్లని తల్లి ఆ తరవాణికుండ యిచ్చిన శక్తితో, తండ్రి దీవెనతో ఉత్సాహంగా తన వృత్తి కొనసాగిస్తూ వచ్చాడయ్యా రామశాస్త్రి.

అలా రోజులు గడుస్తుంటే వచ్చిన దానితో సంతృప్తి పడుతూ కుటుంబ భారం వహించాడయ్యా. అతనికిపాతికేళ్ళు వచ్చేసరికి, పొరుగూర్లోవున్న సామాన్య కుటుంబీకుడు, అతని గుణానికి ముచ్చట పడి తన కూతుర్నిచ్చి వివాహం చేసాడయ్యా. వివాహమయ్యాక లక్ష్మి,సరస్వతి, పార్వతుల్లా ముగ్గురు పిల్లలు పుట్టుకొచ్చారయ్యా.

అన్ని రోజులూ ఒక్కలాగానే, అన్ని రోజులూ ఆనందంగానే గడిచిపోతున్నాయయ్యా రామశాస్త్రికి.

కాలం ఒకరికోసం ఆగదు.సంతోషానికీ విషాదానికీ అతీతమైనది కాలం. ఒక క్షణంలో మరో క్షణాన్ని మిళితం చేసుకుంటూ, ఒక నిమిషంలో మరో నిమిషాన్ని లయం చేసుకుంటూ సాగిపోతూనే వుంటుంది. అన్నింటికీ అతీతంగా, వెనక చూపు లేకుండా ముందుకే మున్ముందుకే వెళ్ళిపోతూ వుంటుందయ్యా కాలం.

కుమ్మరి సారెలా, మార్పులేని పరిభ్రమణంలో రామశాస్త్రి రోజులు వెళ్ళదీస్తున్నాడయ్యా. ఆ పరిభ్రమణంతో శృతి తప్పి, నలభయ్యో పడిలో ప్రవేశించబోతున్న తరుణంలో,రామశాస్త్రి బతుకులోంచి అన్ని బంధాలు తెంచుకుని తండ్రి తప్పుకున్నాడయ్యా. నెల రోజులు తండ్రి పోయిన దుఃఖాన్ని భరించాడయ్యా ఆ అర్భకుడు.

కాలం ఆగదు, బాధ్యతలు వదలవు ఏ జీవికయినా. మొదటి మాసికం పూర్తయ్యాక, కంచు చెంబు తీసుకుని మళ్ళీ సంచారానికి వీధిన పడ్డాడయ్యా రామశాస్త్రి.

తరవాణి తినే రామశాస్త్రి అలవాటు తెలిసిన కొందరు పెద్దలు అతన్ని పిలిచి, "నాయనా నీ తండ్రి వేద పండితుడు, ఉత్తముడు. కాలం తీరిపోయింది. ఆ లోటు భర్తీ చేయడం అసాధ్యం. ధీరోదాత్తంగా ఆదుఃఖాన్ని భరించావు నువ్వు.చాలా ఆనందంగా వుందయ్యా. నీకు తరవాణి తినే అలవాటుందని మాకు తెలుసు. ఇహ నుంచి నువ్వు ఆ విధంగా చెయ్యకూడదు. అది ధర్మ విరుద్ధం. అందుకని...."అని అన్నారయ్యా.

అప్పట్నుంచీ ఆ అలవాటు మానేశాడయ్యా రామశాస్త్రి. పదిహేను రోజులయిందయ్యా.

చిన్నప్పట్నుంచీ అలవాటైన ఆహారం. పది పూటలు తినగడానికి శక్తినిచ్చి పోషించిన చల్లని తల్లి ఆ తరవాణి కుండ. ఒక్కసారిగా వదిలెయ్యడంతో అతనికి చాలా బాధగాను. శరీరానికి చాలా నీరసంగానూ వుండ సాగింది. అలవాటైన ప్రాణం పీకుతోంది. కానీ, పెద్దల హెచ్చరిక అతన్ని పట్టి ఆపుతోందయ్యా.

రామశాస్త్రి అడుగులు కొలుస్తున్నాడు. కాళ్ళు పీకుతున్నాయి. మాఘమాసపు ఎండ పది గంటలకే మాడు చుర్రుమనిపిస్తోంది. ఉత్తరీయం తల మీద కప్పుకొన్నాడు. శక్తిని కూడదీసుకుని ముందుకు నడిచాడు.

రామశాస్త్రి వచ్చేసరికి, సదాశివశాస్త్రిగారు దేవతార్చన ముగించుకుని అరుగుమీద కూర్చుని వున్నారు. ఆయనంటే అపరిమితమైన భక్తిప్రపత్తులయ్యా రామశాస్త్రికి. ఆయన మాట అతనికి శిరోధార్యం. ఆయన్ని చూస్తుంటే అపరశంకరుణ్ణి చూసినట్టుగా వుంటుందతనికి.

అరుగు కింద నుంచే ఆయనకి నమస్కారం చేశాడు.

"రామయ్యా,ఏమిటలా తేలిపోతున్నావు ఒంట్లో బాగాలేదా" అని సాదరంగా అడిగారయ్యా సదాశివశాస్త్రిగారు.

ఆయనకి తన బాధని చెప్పుకున్నాడయ్యా రామశాస్త్రి. అంతా విని "చూడు నాయనా. అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఈ సృష్టిలో సమస్త ప్రాణులు అన్నాధారాలు. ధర్మాన్ని పరిరక్షించడం మానవ కర్తవ్యం. ధర్మాన్ని సంరక్షించడానికి శరీరం అత్యవసరం శరీరాన్ని శుష్కింపజేసి, ధర్మాన్ని కాపాడాలని ఏ శాస్త్రం లోనూ లేదు. వికటించిన పైత్యానికిపోయి, ధర్మహాని చెయ్యకూడదు. అది దోషం. ఏ వ్రతమైనా, ఏ దీక్షైనా నిరాహారంగా కొనసాగించాలని ఎక్కడా లేదు. సాధ్యమైనంతవరకు సాత్వికాహారాన్ని, నీ శరీరానికి హితమైనదాన్ని మితంగా స్వీకరించాలని శాస్త్రం చెబుతోంది. నీ శరీరాన్ని శోషింప చేసి నువ్వు సాధించేది ఏదీ లేదు. అందువల్ల పరలోకంలో వున్న నీ తండ్రి ఆత్మ క్షోభిస్తుందయ్యా. నే చెపుతున్నాను విను. అనూచానంగా వస్తున్న నీ ఆహార నియమాన్ని వదలించవలసిన అవసరం లేదు. నిస్సంకోచంగా, తరవాణి తిని నీ వృత్తికి బయల్దేరు. ఎవరైనా ఆక్షేపిస్తే నన్ను కలవమని చెప్పు" అన్నారయ్యా సదాశివశాస్త్రిగారు.

తేలికపడిన మనసుతో ఆయన పాదాలకి నమస్కరించాడయ్యా రామశాస్త్రి.

*

# కాలమ్ దాటని కథ

## 'ఆదిక్' రుష్ణుడు

ద్వారకా నగరంలో సుఖ సంతోషాలతో జీవిస్తున్న శ్రీ కృష్ణుడు ఒకసారి కులాసాగా, గడపడానికి హస్తినాపురానికి వెళ్ళాడు. అక్కడ అతనికి అఖండమైన మర్యాదలు, అపూర్వమైన స్వాగతము లభించాయి. నక్షత్రాల హోటల్లాంటి అంతఃపురంలో విలాసవతులతో సంతోషంగా కొన్నాళ్ళు గడిపేసాడు. తర్వాత ద్వారక వచ్చేయడానికని పూలపల్లకిని సిద్ధం చేయించుకున్నాడు.



పల్లకిలో పూలమడుస్తోంది. ఒక నవ యవ్వన సుకుమారి. రాత్రి అంతా మధువు తాగి ఉన్నాడేమో. ఆ మత్తు ఇంకా వదల లేదు శ్రీకృష్ణునికి. అది పల్లకీ అని ఆమె దాసి అని, తాను పరదేశి అని, తాను పరమాత్ముడనని- అన్నీ మరచిపోయాడు. గభాలున ఆమె చెయ్యందుకున్నాడు.

ఆమె సిగ్గుతో కుంచించుకుపోయింది. "నువ్వూ ఒక రాజువేనా?" అని అడిగింది. అప్పటికీ స్పృహలోకి రాలేదు శ్రీకృష్ణుడు. పాండవులు, ఇతర ప్రముఖులు వచ్చి అతన్ని సౌమ్యంగా మందలించి, పల్లకి ఎక్కించి వీడుకోలు చెప్పారు.

శ్రీ కృష్ణుడు క్షేమంగా, హాయిగా ద్వారక చేరుకున్నాడు. రెండు మూడు రోజుల వరకు ప్రజలు అతని ప్రవర్తన గురించి చెప్పుకొన్నారు. హేళన చేసారు. కాని తరువాత ఆయన హోదా, గౌరవమూ ఏదీ తగ్గలేదు.

నీతి: పెద్దలు చేసిన తప్పులు ఒప్పుగనే భావించవలెను.

—నేమాని ప్రసాద్